**Bible Stories for Children to Read and Color**

# బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి



9-మొదటి అద్భుతము

(The First Miracle)

సమర్పించినవారు

బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి Bible Stories for Children to Read and Color



9-మొదటి అద్భుతము

(The First Miracle)

# *9-మొదటి అద్భుతము*
# (The First Miracle)

*యోహాను 2:1-11*

యేసు నజరేతు అను చిన్నఊరిలో పెరిగాడు. అక్కడే ఆయన చదువుకున్నాడు, అక్కడే ఆయన తన తోటిపిల్లలతో ఆడుకున్నాడు, అక్కడే తన తండ్రి యేసేపు వడ్రంగం పనిలోకూడా సహాయపడినాడు.

ఒకరోజు, యేసును ఆయన కుటుంబమును మరియు ఆయన స్నేహితులను గలిలయలోని కానా అను ఊరిలో ఒక పెండ్లికి పిలిచినారు. ఆ దినాలలో పెండ్లి అనేక దినములు జరుగుతుంది అంతేకాక అందరికి సమృద్ధిగా తినుటకు త్రాగుటకు సరిపోయినంతా ఉందా లేదా అని పెండ్లివారు చాలా శ్రద్ధ వహిస్తారు. కాని ఆ పెండ్లిలో అకస్మాత్తుగా ఒక పెద్ద ఇబ్బంది వచ్చింది. ద్రాక్షరసము ఐపోయినది. యేసుతల్లి యైన మరియ దీనిని గమనించి వెళ్ళి యేసుకు చెప్పినది. వెంటనే యేసు అక్కడ ఉన్న రాతి బానలలో నీళ్ళను నింపి ప్రార్థన చేసి, దానిని పెండ్లి పెద్ద యొద్దకు తీసుకొని వెళ్ళమని చెప్పెను. చాలా ఆశ్చర్యకరముగా ఆ నీరు ద్రాక్షరసముగా మారిపోయినది. చాలా రుచికరమైన ద్రాక్షరసముగా మారినది. అప్పుడు అందరు యేసును కేవలం సాధారణమైన వండ్రంగి కుమారుడు కాడని నిజముగా దేవుని కుమారుడని చెప్పుకొనిరి. ఇది యేసు చేసిన మొదటి అద్భుతము. ఈ అద్భుతము ద్వారా నిజముగా యేసు దేవుని కుమారుడని రుజువు చేయబడినది. ఎందుకనగా ఇటువంటి అద్భుతము కేవలము దేవుడు మాత్రమే చేయగలడు గనుక.

ప్రార్థన

ప్రియ యేసు, నీవు నిజముగా దేవుని కుమారుడవని నీవు చేసిన అద్భుతముల ద్వారా రుజువు పరచినందులకు నీకు వందనాలు చెల్లిస్తున్నాము. ఆమెన్.

చిన్న బిడ్డలకొరకు కంఠత వాక్యము

యోహాను 1:14 "ఆ వాక్యము శరీరధారియై, కృపాసత్య సంపూర్ణుడుగా మన మధ్య నివసించెను. తండ్రి వలన కలిగిన అద్వితీయ కుమారుని మహిమవలె మనము ఆయన మహిమను కనుగొంటిమి."

బైబిల్ లోని జీవులు

# ఊసరవెల్లి



ఊసరవెల్లి తన పరిసరములకు తగినరీతిగా తన శరీర రంగులను మార్చుకొను ఒక బల్లిజాతికి చెందిన జీవి. తన శత్రువులనుండి తననుతాను కాపాడుకొనుటకు ఇది సహాయపడును.

ఈ ఊసరవెల్లి స్వచ్ఛమైన నీరు ఎర్రని ద్రాక్షరసముగా మార్చబడిన అద్భుతమును జ్ఞాపకము చేయుచున్నది.



# యేసు సూచక క్రియల యొక్క ఉద్దేశ్యం

## యోహాను 20:30-31

30నేను ఈ గ్రంథంలో వ్రాసినవే కాక, యేసు
ఇంకా అనేకమైన మహాత్కార్యాలు చేసాడు. వాటన్నిటినీ
శిష్యులు చూసారు. 31యేసు 'క్రీస్తు' అని, 'దేవుని
కుమారుడని' ఆయన్ని విశ్వసించిన వాళ్ళకు ఆయన
పేరిట అనంత జీవితం లభిస్తుందని మీరు నమ్మాలనే
ఉద్దేశ్యంతో యివి వ్రాయబడ్డాయి.



Translated by CLCI Bible College - Nidubrolu